# శ్రీ రమణ జ్యోతి

సంపుటి-43 సంచిక - 11 హైదరాబాదు నవంబరు, 2023 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 43 Issue - 6 Hyderabad November, 2023 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



BHAGAVAN SRI RAMANA MAHARSHI



*ARUNACHALA HILL* (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

శ్రీ రమణ జ్యోతి
నవంబర్ 2023

Sri Ramana Jyothi
November 2023

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 112వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) | జి. శ్రీహరిరావు | 14 |
| 3. | శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు? | శ్రీమతి ప్రమీళ మోహన్ రావు | 18 |
| 4. | జ్ఞాన సీమకు దారి చూపిన "ధూమావతి" | రేణుక అయ్యల సోమయాజుల | 24 |
| 5. | Help Others to Help Yourself | Dr K Subrahmanian | 30 |
| 6. | Ramana Yoga Sutras | Sri Krishna Bhikshu | 37 |
| 7. | Ashtavakra Gita - 18 | V Krithivasan | 39 |
| 8. | Progress on the Spiritual Path | | 42 |
| 9. | A Garland of Upadesas | Suri Nagamma | 48 |

**Events in Sri Ramana Kendram in November 2023**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 4th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
3. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
4. 26th - Maha Deepam - lighting of lamps and satsang from 6.00 p.m. onwards

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ప్రయత్నంతో బాటు భగవద్కృప వుండాలి

డా॥ కే.యస్. గారి 112వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

అరుణాచలాన్ని తలచుకొంటే, మోక్షం, ముక్తి ప్రాప్తిస్తుందని అంటారు. ముక్తి అంటే ఏమిటి? వెంటనే చనిపోతామా? అది జరగదని మనకు తెలుసు. మోక్షం అంటే స్వతంత్రమని అర్థం. ముముక్షువు అంటే స్వతంత్రాన్ని ఆశించే వ్యక్తి. స్వతంత్రమన్నంతనే, మనకు దేశ స్వాతంత్ర్యము, వ్యక్తి స్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యము అన్నవి తోస్తాయి.

యథార్థంగా, స్వతంత్రతమంటే అంతులేని మనసు యొక్క చర్యలు, మనసులో నిరంతరం జరిగే ఆలోచనల నుండి స్వాతంత్ర్యత పొందడం. మన చిరాకు, విసుగులు, మన బాధలకు మనసు యొక్క నిరంతర చురుకుదనమే కారణం. అందుకే మనం రాత్రిళ్ళు గాఢ నిద్ర కోసం ఎదురు చూస్తాం. అప్పుడు మనసు యొక్క చర్యలన్నీ ఆగిపోతాయి. ఫలితంగా అలాంటి నిద్ర నుండి లేచిన వెంటనే మనకు ఎంతో హాయిగా వుంటుంది.

అరుణాచలం గురించిన ఆలోచన ద్వారా కనీసం తాత్కాలికంగా మనసు విశ్రాంతికరంగా వుంటుంది. అది ఒక అసాధారణమైన కొండ అని భగవాన్ అంటారు. ఒకసారి దాన్ని దర్శించుకుంటే, మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ ఆహ్వానిస్తూనే వుంటుంది. ఆ పర్వతమంత స్థిరత్వాన్ని మనసుకు కలుగజేస్తుంది. దానికి అయస్కాంత శక్తి వున్నదని భగవాన్ అంటారు. మీలో ప్రతి ఒక్కరూ

ఎప్పుడో ఒకప్పుడు అలాగ మానసిక స్థిరత్వాన్ని అనుభవించి వుంటారు.

## స్థిరత్వం

అరుణ అంటే ఎరుపు రంగు అచల అంటే చలనం లేక, కదలకుండ స్థిరంగా వుండేది. మన పురాతన కథల్లో ఒకప్పుడు కొండలు ఒక చోట నుండి మరొక చోటికి అలా ఎగిరిపోతుండే వని, దాని కారణంగా ఎంతో భీభత్సం జరిగేదని, తెలిపి వుంది. ప్రజల ప్రార్థనల వల్ల ఇంద్రుడు తన వజ్రాయుధంతో పర్వతాల రెక్కలను ఖండించడంతో, కొండలు స్థిరంగా వుండి పోయాయి. తామరపువ్వులు మంచుకు భయపడతాయి. మంచు వుంటే అవి వికసించలేవు; పర్వతాలు వజ్రాయుధమంటే భయపడతాయి; సాధుజనానికి దుర్జనులంటే భయం అని సుభాషితం.

ఇప్పుడు మన అధునాతన శాస్త్ర విజ్ఞానంతో ఇవి నిజంగా కల్పితాలేనా అని అనుకొంటాం. రామాయణ, మహాభారతాల్లోను పురాణాల్లోనూ, జరిగాయని అనుకునేవి ప్రస్తుతం నిజంగానే చూస్తున్నాం. ఉదాహరణకు "టెస్ట్‌ట్యూబ్" శిశువులు, ఇతర తల్లుల కోసం గర్భం దాల్చే మహిళలు, వీర్యాన్ని నిలువ చేసే బ్యాంకుల గురించిన ఎన్నో సంఘటనలు చూస్తున్నాం, వింటున్నాం. ద్రోణుడు ఎలా జర్మించాడు, వ్యాసుడు ఎలా పుట్టాడు అన్నది పరిశీలించి నప్పుడు, అప్పటి వారి ఊహాశక్తిని గురించి ఆలోచిస్తే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది.

అరుణాచలం ఒకప్పుడు ఒక అగ్నిస్తంభం. అది జ్ఞానాగ్ని. బ్రహ్మ, విష్ణువులు యిద్దరూ దాని శిఖరాన్ని గాని, అడుగు భాగాన్ని

కాని కనుగొన లేకపోయారు. మన మీద దయతో, ఆ తరువాత అది ఎర్ర రాళ్ళ కొండ లాగ రూపుదాల్చింది. అది స్థాణువుగా వుండే పర్వతం కాదని భగవాన్ తమ పలు రచనల్లో పేర్కొన్నారు. అది జ్ఞానానికి ప్రతీక. స్వయంగా శివుడే. మీకు తెలుసు కదా అరుణ సూర్యరథానికి సారథి. సూర్యోదయానికి ముందు మనం చూసేదే అరుణ. సంధ్యవేళ అంతా ఎర్రగా వుంటుంది. సూర్యుడు ఎప్పుడూ వుంటాడు. అస్తమించడమంటూ వుండదు. కొంతసేపు తరువాత సూర్యుడు మనకు కనిపించడు. అంటే ఇక్కడ అస్తమించి మరెక్కడో ఉదయిస్తాడు. సూర్యునికి విశ్రాంతి లేదు. అలాగే అరుణకు కూడ విశ్రాంతి లేదు.

**వినత, కద్రు సంతానం**

అరుణ వినత కుమారుడు, గరుడుని సోదరుడు. కాశ్యపునికి ఇద్దరు భార్యలు - వినత, కద్రు. ఇద్దరూ సంతానాన్ని కోరినప్పుడు, వారిని మీకు 1000 మంది పిల్లలు కావాలా లేదా వాళ్ళందరికీ సమాన శక్తిగల ఇద్దరు కావాలా అని అడిగాడు. కద్రు వేయి మంది సంతనాన్ని కోరుకుంది. వినత ఇద్దరు కావాలంది. కద్రు వేయి గ్రుడ్లను పెట్టింది. వాటి నుండి వేయి పాములు బయటికి వచ్చాయి. అందుకే వినత కలత చెందింది.

వినత చాలా కాలం పొదిగినప్పటికీ గ్రుడ్ల నుండి జీవులు బయటికి రాలేదు. కలత చెందిన వినత తొందరపాటున ఒక గుడ్డును పగుల గొట్టింది. అందులో నుండి నడుము భాగం వరకే శరీరం రూపొందిన ఒక చిన్న శిశువు బయటికి వచ్చాడు. ఎఱుపు

రంగులో వుండి, తేజంతో ప్రకాశిస్తున్న ఆ బాలునే అరుణ. అలాంటి ఆకారంతో పుట్టిన శిశువును చూసి వినత ఎంతో బాధపడింది. అరుణ తొందరపడి ఎందుకు గ్రుడ్డును పగులగొట్టావు? నీ తొందర వల్ల నా శరీరం యిలాగ సగమే వుంది అని తల్లిని నిలదీశాడు. రెండవ గ్రుడ్డును కూడ ఆ విధంగా పగులగొట్ట వద్దన్నాడు. ఆ గ్రుడ్డు నుండి చాలా శక్తివంతుడు పుడతాడని అరుణ అన్నాడు. ఆ తరువాత అరుణ ఆకాశంలోకి ఎగిరిపోయి సూర్యుని సారథి అయ్యాడు. రెండవ బిడ్డ గరుడుడు.

రామాయణంలో మనం చదివిన సంపాతి అలాగే అసాధారణ మైన పక్షి జటాయు అనే యిద్దరు కొడుకులు అరుణకు కలిగారు. సీతను అపహరించి తీసుకు వెళ్తున్న రావణునితో పోరాడి, ఆ తరువాత ఒక రాక్షసుడు సీతను తీసుకు వెళ్ళిన విషయాన్ని శ్రీరామునికి తెలిపినది కూడ జటాయువే.

ఈ సంఘటనల వల్ల ఇతరుల కోసం త్యాగం చేయడం గొప్పదని మనకు తెలుస్తుంది. మన పురాణాలు, ఇతిహాసాల వల్ల మనకు యిలాంటి అద్భుతమైన సంగతులు తెలుస్తాయి. అమృతం, పాల సముద్రం, లక్ష్మీదేవి, గరుడుడు అమృతాన్ని తీసుకు రావడం యివన్నీ లాంటివి తెలియవచ్చాయి. ముఖ్యంగా పాల సముద్రాన్ని చిలికినప్పుడు మొదట అమృతం కాదు, విషం వచ్చింది. విషాన్ని శివుడు కరుణతో కంఠంలోనే వుంచుకొంటాడు. ధ్యానం చేసే వారు యిది ఒక విధంగా తెలుసుకొనవలసిన పాఠం. “ధ్యానం చేస్తున్న వెంటనే చెడు తలుపులు వస్తాయి. బయటికి రావలసినవి

వచ్చేస్తాయి. అరుణాచలం గురించి ధ్యానం చేసినప్పుడూ అలాగే జరుగుతుంది. ఆలోచనలు ఆగిపోతాయి. అందుకే వాటి గురించి చింతించాల్సిన పని లేదు. మనం చదివే ఈ కథల్లో ప్రతి యొక్క దాని నుండి గ్రహించాల్సిన విషయాలు ఎన్నో వున్నాయి. వాటి నుండి మంచి ఫలితాలను పొందవచ్చు. అరుణాచలం ఒక జ్ఞానాగ్ని. అరుణ, సంపాతి వంటి వారు చేసిన అసాధారణ త్యాగం, గరుడుని ధైర్య సాహసాల లాంటి వాటిని ఈ పర్వతం గుర్తు చేస్తుంది. ఇలా యింకా చెబుతూ పోవచ్చు. అది మళ్లీ మళ్ళీ మన దృష్టిలోకి వస్తూ, పర్వతం తన లాగే మనల్ని కూడ, కృపతో నిశ్చల మనస్కులను చేస్తుంది.

**అసాధారణ రచన**

ఇక అక్షరమణమాల, అది భగవాన్ యొక్క అసాధారణ అనుభవాన్ని వర్ణించే అద్భుత రచన. మనపై కరుణతో భగవాన్ సాధారణంగా చెప్పని ఎన్నో విషయాలను అందులో పొందు పరిచారు. నిజానికి, ఆ రచన భగవాన్ యొక్క ఆత్మకథ. దానిని ముగింపు దశలో భగవాన్ నీవు నాకేమి చేశావో, అందరికీ చెప్పాను. దాని కారణంగా నా పై అయిష్టత చూపకు, నాపై నీ కృపావర్షాన్ని కురిపింప జేయి, అరుణాచలా! అన్నారు. అక్షరమణమాలను భగవాన్ ఆలోచించి వ్రాయలేదు. అప్పటికప్పుడు ఒక గిరిప్రదక్షిణ కాలంలో పళనిస్వామి తమకు యిచ్చిన కాగితంపై భగవాన్ 108 పద్యాలను లిఖించారు. పళనిస్వామి, యితర తోటి భక్తులు, భగవాన్ వాటిని రచిస్తున్నప్పుడు భగవాన్ కళ్ళ వెంబడి కన్నీరు

ధారాపాతంగా ప్రవహించి వ్రాస్తున్న కాగితం తడిసేది అన్నారు. ఏదో ఆలోచించి వ్రాసిన రచన కాదది. అందులో వున్నవి అప్పటికప్పుడు అసంకల్పితంగా లోనుండి బయల్పడినవి. ఒక పద్యం అర్థం ఏమిటని ఎవరైన ప్రశ్నించినప్పుడు ''ఏమో నాకేమి తెలుసు? మీరేమి అనుకొంటే, అదే దాని అర్థం'' అనేవారు. నేనెప్పుడూ ఆలోచించి ఏమీ వ్రాయలేదు. భగవాన్ రచనల్నింటి విషయంలోనూ అదే నిజం. ఈ రచన శీర్షిక ''అక్షరమణమాల'' అన్నదే ఎంతో అందమైనది. 'అక్షర' అంటే నాశనం చేయబడలేనిది. దానిని నాశనం చేయలేము. అది ఎప్పటికీ నిలిచి వుండేది.

''అహగుహైశిరైయాయ్ అమరవిట్టడెంగోల్ అరుణాచలా! నా మనసులో ప్రవేశించి, అరుణాచలా, నీవు దానిని బలవంతంగా నీ హృదయంలో కలుపుకొన్నావు. అది ఎంతో వింతైన విషయం. అలాగ ఎందుకు చేశావు?'' తాము అరుణాచలం గురించి ఆలోచించడం లేదా ఆత్మలో లీనం అయ్యేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని భగవాన్ అన్నారు.

గాఢనిద్రలో మనసన్నది వుండదు. ఆత్మలో కలిసిపోతుంది. మన శరీరం, మనసు, ఆస్తులు, పేరు ప్రఖ్యాతులు, అసలు మొత్తం ప్రపంచమే స్పృహలో వుండదు. నిద్ర నుండి మనం స్పృహలోకి వచ్చిన వెంటనే ప్రపంచం కూడ స్పృహలోకి వస్తుంది. మొదట కొన్ని సెకండ్లపాటు, లేస్తూనే కొంత శాంతిగా వుంటుంది. అంటే ఆ కొద్దిసేపు మనసు ప్రపంచ వ్యవహారాలతో నిమగ్నం కాదు. మనసు బయటపడే ఆ మునిమాపు క్షణంలో మనం నిద్రలో

వుండము, పూర్తి మెలకువలో వుండము. ఇది మనకు ప్రతిరోజూ అనుభవంలోకి వచ్చే విషయమే.

మనం రోజూ నిద్రపోతున్నప్పటికీ, పక్క మీదకు చేరిన తరువాత ఖచ్చితంగా ఎప్పుడు నిద్రపోయామన్నది చెప్పలేము. మరో విధంగా చెప్పాలంటే, నిద్రే మనల్ని ఆవహిస్తుంది. ఆ తరువాత, మనసు ఆత్మలో లీనమైనప్పుడు మానసిక శాంతి లభిస్తుంది. అది స్వచ్ఛందంగా జరుగుతుంది. మెలకువ వచ్చిన తొలిక్షణాలలో మనసుకు ఇంకా లౌకిక వ్యవహారాలను గురించిన స్పృహ రాక ముందు మనసును మళ్ళీ ఆత్మలో వుంచే ప్రయత్నం ఉద్దేశపూర్వ కంగా ధ్యానం ద్వారా చేయాలి. ఆ సమయంలో ధ్యానం చేస్తే ఆ ప్రయత్నం సులభంగా ఫలిస్తుంది. లేచిన వెంటనే రోజువారీ కార్యక్రమాలను మొదలుపెడితే మనసు పూర్తిగా వాటిలో మునిగి పోతుంది. ఇది భగవాన్ అందించిన ఒక సూచన.

సాధారణంగా అప్పుడు స్నానం చేసి, పూజ చేసుకోవాలని ఇతరులు అంటారు. ఇవన్నీ మంచివే కాని నిద్ర లేస్తున్న సమయంలో ధ్యానం చేస్తే, గాఢ నిద్రలో లభించే శాంతి ఆ తరువాత కూడ లభిస్తుందని భగవాన్ చెబుతారు. మనం చేయాల్సినది మెలకువ వస్తున్న వెంటనే లేచి కూర్చొని ధ్యానంలో మునగడమే. లభించే శాంతి కాస్సేపు మాత్రమే కావచ్చు, ఎక్కువ కాలం కూడ కావచ్చు. మంచంపై నుండి దూకి లౌకిక కార్యక్రమాలను ప్రారంభించరాదని మహర్షి అంటారు. వయసు మీరిన వారు అలాగే పడుకొని ధ్యానం చేయవచ్చు. కాని అలా

చేస్తున్నప్పుడు మళ్ళీ నిద్రలోకి జారుకొనే అవకాశం వుంది. ఆత్మ నుండి తాజాగా బయటికి వచ్చిన మనసును లోనికి పంపాలంటే, అలవాటు ప్రకారం, దంతధావనం, ముఖం కడుక్కొనడం మొదలైన వాటికై సమయం తీసుకొనరాదు.

**మానసిక స్వేచ్ఛ**

మనసుకు ఏమి జరుగుతుందన్న విషయం మనం మనసు నాశనం చెందే స్థాయికి చేరేవరకు చెప్పలేం. అరుణాచలా! నా మనసును ఆత్మలో లీనం చేశావు. నా మనసును భగవంతునిలో చేర్చావు అని కూడ భగవాన్ అన్నారు. భగవాన్ ఉద్దేశం, భగవంతుడు, గురువు, ఆత్మ కూడ ఒకటేనని. అరుణాచలం కొండ మహర్షి మనసును బలవంతంగా లాగి బందీని చేసింది. బందీకి ఎలాంటి స్వేచ్ఛ వుండదు. కాని అసాధారణ విషయం ఏమిటంటే ప్రభువుకు సంపూర్ణ శరణాగతి చెందినప్పుడు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. కారణం నా మనసు అంటూ అక్కడ ఏమీ వుండదు. అలాంటప్పుడు ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూ వుండమని చెప్పడానికి ఎవరూ వుండరు.

ఉదయం నుండి సాయంత్రం వరకు ఇబ్బంది పెట్టేది మన మనసు. ఏదో ఒకటి లభిస్తే కూడ మళ్ళీ అసంతృప్తితో మరొకటి కావాలని కోరుకుంటాం. జీవితం మొత్తం అలాగ జరిగిపోతూనే వుంటుంది. కోరికలకు అంతు వుండదు. ఎవరైనా నా మనసుకు, అలాగ చలించక స్థిరంగా వుండమని చెప్పగలిగితే కూడ, అది

మాట వినదు. భగవద్గీత, ఉపనిషత్తు మొదలైన పవిత్ర గ్రంథాలను చదివితే కూడ తరువాత లభించే కొద్దిపాటి శాంతి ఎక్కువ కాలం నిలువదు. వాటిలో యిమిడి వున్న విషయాలు మనసుకు మించినవి, మనసు అవగాహన చేసుకోలేనివి. భగవంతుని అధీనం లోకి వెళ్ళాలని కోరుకొన్నప్పటికీ, మానవ స్వభావం వల్ల స్వతంత్రంగా వుండాలన్న వాంఛ దానిని అధిగమిస్తుంది.

మనసు పూర్తిగా ఆత్మలో లీనమైనప్పుడు నిజమైన ఆనందం అనుభవిస్తామని భగవాన్ చెప్పారు. అది జరగడానికి ప్రయత్నం అవసరమని మనం అనుకొంటాము. కాని మన ప్రయత్నాని కంటే మనపై భగవంతుని కృప వుండడం ముఖ్యమైనది. కొంత వరకు ప్రయత్నం సాగుతున్నప్పుడు భగవంతుడే మనల్ని వశపరచు కొంటాడు. ‘‘అరుణాచలా! నీవే నన్ను బయటకు లాగావు. నేను నీ వద్దకు రావాలని కోరుకోలేదు. అలాగ నీవు నన్ను చేర్చుకున్న తరువాత నా వ్యకిత్వ స్వాతంత్ర్యము సమసిపోయింది’’ అన్నారు భగవాన్. మనం మహర్షి అధీనంలోకి చేరినప్పుడు నిజమైన శాంతి, యథార్థమైన ఆనందం లభిస్తాయి.

‘‘ఓ ప్రభూ! నన్ను నీ బందీగా చేయమని ఒక క్రిస్టియన్ గూఢ మతవాది అన్నారు. అంటే మనసు అలా స్వాధీనం అయినప్పుడు ప్రభువుతో మనసులీనమవుతుంది. మనసు మన మూర్తిమంతానికి (వ్యక్తిత్వానికి) కారణభూతమైనది. భగవంతునిలో మనసు లీనమైనప్పుడు అహం పూర్తిగా నశిస్తుంది. ఆ తర్వాత మనల్ని కలత

పెట్టేవారెవ్వరూ వుండరు, మనం స్వతంత్రులమవుతాము. ఆ గూఢమతవాది "నన్ను నీ అధీనంలో తీసుకో ప్రభూ! అప్పుడు నా కత్తిని నేను వదులుకొనేలాగ చెయ్యి, అప్పుడు నేను విజేతనవుతాను" అన్నాడు. మన దగ్గర ఖడ్గం వుంటే మన శక్తి సామర్థ్యాలకు ఇతరులు భయపడతారని అనుకొంటాము. కాని ఆయన "నేను ఖడ్గాన్ని వదులుకోలేను. ఎందుకంటే ఖడ్గం నాకు శక్తినిచ్చి నా ప్రాముఖ్యతను తెలుపుతుంది. నాయంతట నేను దానిని వదలను. నీవే నా శక్తి, ప్రాముఖ్యతను నేను వదిలే లాగ చేయాలి" అన్నాడు. నిజంగా సంతోషంగా వున్న వ్యక్తి, వ్యక్తిగతంగా తానేమీ కానని భావిస్తాడు.

## నాది అనే భావన

నేను, నాది అన్న భావన లేనివాడు సంతోషంగా వుంటాడు. అహంకార, మమకారాలు లేనివారు, నీది, నాది అన్న భావన లేనివారు, తమను తాము గొప్పవారని భావించరు. అహం అసలు లేనిచోట నమ్రత చోటు చేసుకొంటుంది. అలాంటి వ్యక్తి తాను స్వయంగా ఏమీ చేస్తున్నానని అనుకోడు. భగవంతునిచే తాను దానికి ఉపయోగింప బడుతున్నానని భావిస్తాడు. అందుకే మన మనసు అరుణాచలుని స్వాధీనంలోకి పోయినప్పుడు మనం మామూలుగా భావించే స్వతంత్ర్యం అన్నది వుండదు. కాని మనల్ని మనసు బాధించదు. ఆ స్థితికి మనం స్వయంగా కారకులం కాదు. అరుణాచలుని కృపవల్ల మాత్రమే జరుగుతుంది. అందుకే "నేను కోరని సంపద నాకు లభించింది అరుణాచలా! ఇదంతా నీ దయ

వల్ల జరిగింది'' అని భగవాన్ అన్నారు. మరొక సందర్భంలో, ''ఎంత అసాధారణమైనది నాకు ప్రసాదించావు! నా దగ్గరి నుండి ఏమీ విలువలేని దానికి బదులుగా నాకు అసాధారణమైన దానిని ప్రసాదించావు, ఇది ఎలాంటి బదిలీ! నేను కోరకుండగనే విలువైనది ప్రసాదించావు కదా!'' అందుకే మనం ప్రయత్నాన్ని చేయాల్సిందే కాని అందులో కూడ భగవంతుడే మనల్ని అలాంటి ప్రయత్నాన్ని చేయమని ప్రోత్సహించేది ఆయనేనని గుర్తుంచుకోవాలి. మనం ప్రయత్నం కొంత వరకే ఫలిస్తుంది మిగతది ఆయన అనుగ్రహించేదే. అందుకే మన ప్రయత్నమూ, దేవుని కృప కూడ అవసరమే.

మనశ్శాంతి కోసం వాడుకలో వున్న పద్ధతుల్లో నామసంకీర్తనం ఒకటి. నామసంకీర్తనలో పేరుకు ప్రాధాన్యత ఎక్కువ. ఆ నామాన్ని ఏదో యాంత్రికంగా కాకుండ ప్రత్యేక ధ్యాసతో ఉచ్చరిస్తూ వుండాలి. శక్తివంతమైన నామం యొక్క పఠనం మనసు ప్రక్కదారులను పట్టించే ధోరణికి అడ్డుకట్ట వేస్తుంది. కొద్దిసేపు పఠించిన తరువాత, నామం మీద ధ్యాస ఏకీకృతమై శాంతి కలుగుతుంది. ఆ తరువాత రోజువారీ పనుల్లో నిమగ్నమైనా మన హృదయం ప్రశాంతంగానే వుంటుంది. ఇతరులు దానిని గుర్తించకపోవచ్చు. నామసంకీర్తనం కాకుండ యితర పద్ధతులు వుండవచ్చు. ఎవరికి నచ్చినది వాళ్ళు ఆచరించవచ్చు. ముఖ్యంగా సత్సంగంలో నామసంకీర్తనం చాలా ప్రయోజనకారిగా వుంటుంది. పఠనం నెమ్మదిగా మొదలుపెట్టి, తరువాత క్రమంగా వేగం అందుకొంటుంది. అలాగ శబ్దం ద్వారా నిశ్శబ్దతను చేరడం కొంత ఆశ్చర్యకరంగా వుంటుంది.

÷ ÷ ÷ ÷ ÷

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

ఆమె సమాధానంగా, ''ఫరవాలేదు. ఆ మాటలు తరువాత మాట్లాడుకుందాం. ఈసారి మీరు వెనక్కి వెళ్ళకూడదు. ఇక్కడే ఉండండి. మీ ఏర్పాట్లు మీరు చేసుకుంటే రెండు వారాల తరువాత వెళ్ళిపోవాల్సిన అవసరముండదు'', అన్నారు.

''నాకూ వెళ్ళాలని లేదు. ఇక్కడ సౌకర్యముగా ఉండే వసతి దొరికితే నేను తిరిగి వెళ్ళను. ఇక్కడే వుండి పోతాను'', అని జవాబిచ్చాను.

తాల్యార్ ఖాన్ గారితో మాట్లాడిన తరువాత, సర్వాధికారి గారి దగ్గరకు వెళ్ళి, ''ఈసారి నేను చాలా కాలం ఉంటాను. నా వసతి నేను ఏర్పాటు చేసుకుంటాను. అది ఏర్పడే దాకా, ఆశ్రమ ప్రాంగణలో ఉన్న యేదైన గది తాళం ఇవ్వండి'', అని అడిగాను. ఆయన పరిచారకుడిని పిలిచి, ''యోగిరామయ్యగారి గది తాళం ఇవ్వు. ఆయన రెండు మూడు రోజులే వుంటారు. ఆ తరువాత ఆయన ఏర్పాటు ఆయన చేసుకుంటారు'', అన్నారు.

మామూలుగా ఒక పక్షం రోజులు వుండటానికి అనుమతించే వారు. ఈ సారి రెండు మూడు రోజులే వుంటారని ఎందుకన్నారా అని కొంచెం ఆశ్చర్యపోయాను. కానీ తరువాత నాకు శ్రీ భగవాన్ సంకల్పం అర్థమయింది. డా. సయ్యద్ గారింటి బయట (అవుట్

హౌజ్) ఇంటిలో ఉండటానికి నాకు ఏర్పాటయ్యింది. మరుసటి రోజు ఉదయమే ఒక కుఱ్ఱవాడు పనిచేస్తానని వచ్చాడు. అతనిని చేర్చుకున్నాను. ఆ విధంగా 24 గంటలు కాకుండానే, ఆశ్రమం దగ్గరే నేను ఉండటానికి కావలసిన ఏర్పాట్లన్నీ జరిగిపోయాయి. 23వ తారీఖుననే నేను ఆ కొత్త బసకు మారిపోయాను.

డా. గురుస్వామి ముదలియారు గారు 24వ తారీఖు ఉదయం ఆశ్రమానికి వస్తారని ఎదురు చూశాను. 22వ తారీఖున శ్రీ భగవాన్‌తో వారి ఆరోగ్యము గురించి సంభాషిస్తున్నప్పుడు, డా. ముదలియారు గారు వస్తానన్నారన్న సంగతి చెప్పాను. డాక్టరు గారికి అనవసరపు శ్రమ ఇచ్చినందుకు శ్రీ భగవాన్ నన్ను మందలించారు. సమాధానంగా, ''వారిని బలవంతంగా ఇబ్బంది పెట్టి నేను రమ్మనలేదు. వారిని చూడటానికి వెళ్ళినప్పుడు మాటల సందర్భంలో మీ ఆరోగ్య విషయం ప్రస్తావనకు వచ్చింది. ఆయనకు విషయం అంతా తెలుసును. చికిత్స విషయంలో ఆయన కొన్ని సందేహాలు వ్యక్తపరిచారు. అప్పుడు, నేను నా కోసం ఒకసారి వచ్చి చూడగలరా అని అడిగితే సమ్మతించారు. వచ్చే ఆదివారము వస్తానని, కారు విషయంలో కూడా తానే ఏర్పాటు చేసుకుంటానని చెప్పారు. నిజంగా వస్తారో రారో?'' అన్నాను.

నేనేమి తప్పు చేయలేదని శ్రీ భగవాన్ సమాధానపడ్డారు. 24వ తారీఖు మధ్యాహ్నం దాకా డా. గురుస్వామి రాలేదు. 24 ఉదయం వస్తానని వారు చెప్పారు. కనుక, ఆయన రావట్లేదనుకున్నాను.

అందువల్ల, పి. సౌందర్ రాజన్‌గారి కారులో, నాకు కావలసిన 'స్టౌ మొదలైన వస్తువులు తెచ్చుకోవడానికి మద్రాసు సమీపంలో ఉన్న తాంబరం వెళ్లాను. 26వ తారీఖున తిరిగి తిరువణ్ణామల వెళ్ళాను. అప్పటినుండీ శ్రీ భగవాన్ మహా సమాధి వరకు నేనక్కడే వుండి పోయాను. తను కోలుకోనని శ్రీ భగవాన్‌కు తెలుసు. అందువల్ల నేను సౌఖ్యంగా వుండటానికి కావలసిన ప్రతి ఏర్పాటూ చేశారు కరుణాపూర్ణ సుధాబ్ధి శ్రీ భగవాన్.

26న నేను వెళ్ళినప్పుడు, డా. గురుస్వామి గారు 24 మధ్యాహ్నం, నేను మద్రాసు వెళ్ళిన తరువాత వచ్చారని, ఆశ్రమంలో ఏమీ భుజించకుండానే వెళ్ళిపోయారనీ చెప్పారు. ధన్యవాదాలు తెలుపుతూ నేను డాక్టరు గారికి ఉత్తరం రాశాను. ఆయన ఆశ్రమంలో ఏమీ తినకుండానే వెళ్ళిపోయారని శ్రీ భగవాన్ నొచ్చుకున్నారని కూడా జాబులో వ్రాశాను.

శ్రీ భగవాన్ పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోంది. మొదటి నుండీ వారికి బాధ వున్నదనీ, చివరి చివరిలో అది భరించలేనిదిగా వున్నదని విదితమౌతున్నది. కానీ శ్రీ భగవాన్ దానిని అసలు లక్ష్య పెట్టే వారే కాదు. ఆ చేయి తనది కాదన్నట్లుగానూ, ఆ చేతికేమైనా తనకు పట్టనట్లే వుండేవారు శ్రీ భగవాన్. రోజు వారిగా శ్రీ భగవాన్‌కు చికిత్స చేస్తున్న డాక్టర్లు గానీ, అప్పుడప్పుడు వచ్చి చూసే వారు గానీ, శ్రీ భగవాన్ ఆ బాధని భరించే విధానం చూసి నివ్వెరపోయే వారు. ఆ భయంకరమైన బాధను చెక్కు చెదరకుండా భరించడమే కాకుండా శ్రీ భగవాన్ సంతోషంగా వుండటం చూపరులకు ఆశ్చర్యంగా వుండేది.

శ్రీ భగవాన్‌కు అనేక మంది భక్తులు ప్రత్యక్షంగాగానీ, ఉత్తరాల ద్వారాగానీ, భక్తులను మరింతకాలం రక్షించి కాపాడే నిమిత్తం, శ్రీ భగవాన్ తమను తామే బాగు చేసుకోవాలని ప్రాధేయపడే వారు. ఈ భావంతోనే శ్రీ భగవాన్ ఒక పాట కూడా రాశారు. ఒకటి, రెండు రోజుల తరువాత ఆ పాటను చదివిన తరువాత, నేను కూడా శ్రీ భగవాన్‌ను యిలా అభ్యర్థించాను:

"మీ మీద ఆధారపడిన వాళ్ళందరి రక్షణ పూర్తి అయ్యేదాక, మీరు వెళ్ళకూడదని మన ఆస్థాన కవి ఇప్పటికే మిమ్మల్ని అర్థించారు. నా తరుపున నేను కూడా ఒక చిన్న ప్రార్థన చేసుకోవాలి. నేను, నాలాంటి అనేకమందిమి ఏమై పోవాలి? మేమందరమూ మిమ్ములనే ఆశ్రయించి, మీ పాదాల చెంత పడివున్నాము. మా తప్పొప్పులు ఏ మాత్రమూ ఎంచక మీరు మమ్మల్ని ఎంతో ప్రేమతో కరుణతో కాపాడుకుంటూ వచ్చారు. ఇప్పుడు మమ్మల్ని వదిలేస్తే మా గతి ఏమిటి? కనీసం మా కోసం మీరు మీ దేహాన్ని మరింత కాలం సంరక్షించుకుంటారని ఆశిస్తున్నాము".

ఆ తరువాత వరుసగా పదకొండు రోజులు మురుగనార్, తన ప్రార్థన వినిపిస్తూ వచ్చారు. ఆ పదకొండు పద్యాలూ ఆశ్రమంలో ఇప్పటికీ వున్నాయని నాకు గుర్తు.

కానీ శ్రీ భగవాన్ ఎప్పటికీ ఒకే ధోరణిలో ఉండేవారు: ఈ దేహానికి అంత ప్రాధాన్యత ఇవ్వకూడదని! "నేనెక్కడికో వెళ్ళిపోతు న్నానంటారు. నేనెక్కడికి వెళతాను?" అనేవారు శ్రీ భగవాన్.

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింప బడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు

శ్రీమతి ప్రమీళ మోహన్ రావు

నేను చిన్నప్పటి నుంచి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకోవటం వలన తెలుగు పెద్దగా నేర్చుకోలేదు. కానీ మా అమ్మ నేను తెలుగు నేర్చుకొని తీరాలని పట్టుబట్టి నాచే చందమామ లాంటి పత్రికలను చదివించేది. అలా కాలాంతరంలో నేను మెడిసిన్ చదువుతున్నప్పుడు చలం గారు రచించిన "గీతాంజలి" అనే నవలను చదివాను. ఆ నవలలోని ఒక కథలో, ఒకబ్బాయి తన తల్లిని బాగా విసిగించే వాడు. అప్పుడు ఆ తల్లి ఆ అబ్బాయితో "నేను నిన్ను వదిలిపెట్టి శ్రీరమణాశ్రమం వెళ్ళిపోతాను. అక్కడ మూడు పూటలా ఉచితంగా అన్నం పెడతారు" అని చెబుతూ ఉండేది. అది చదివినప్పటి నుండి ఈ రమణాశ్రమం ఎక్కడ ఉంది? ఈ రమణ మహర్షి ఎవరూ? మనం కూడా అక్కడికి వెళితే మనకు కూడా ఉచితంగా భోజనం పెడతారు కదా! అని అనుకొంటూ ఉండేదాన్ని. అప్పుడప్పుడు నాకు కలలో ఒక మహాత్ముని యొక్క ప్రకాశవంతమైన రెండు కళ్ళు మాత్రమే కనిపిస్తూ ఉండేవి తప్ప ఆ మహాత్ములెవరో కనిపించేవారు కాదు. అలా రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ విషయాన్ని గురించి ఎవ్వరితో చెప్పేదాన్ని కాదు. ఆ తరువాత 1969లో నా పెళ్ళైన తరువాత మా వారితో తిరువణ్ణామలైలో శ్రీరమణ మహర్షి అనేవారు ఉన్నారుట. వారి ఆశ్రమంలో ఉచితంగా భోజనం పెడతారట. మనం కూడా అక్కడికి వెళ్ళిపోదామని అంటూ

ఉండేదాన్ని. దానికి మా వారు ఆ స్వామివారు తమిళులు, మనకు తమిళం రాదు కాబట్టి దాని విషయం మర్చిపో అని అన్నారు. కానీ నేను ఉండబట్టలేక తమిళంలో మాట్లాడే వారితో స్నేహం ఏర్పరుచుకొని కొంచెం, కొంచెం తమిళం నేర్చుకొన్నాను.

కొన్ని సంవత్సరాల తరువాత అంటే 1979లో మేము మా వారికి మేనబావ అయిన శ్రీ ఎన్. పాండురంగారావు గారింటికి వెళ్ళాము. అలా వెళ్లినప్పుడు వారింట్లో భగవాన్ సెంటినరీ ఫోటో ఒక బల్ల మీద ఉండటం మేము చూశాము. దాన్ని చూడగానే నాకు కలలో కనిపించిన మహాత్ములు వీరే అని అనుకొన్నాను. అదే సమయంలో మా వారికి కూడా ఆ ఫోటోలోని భగవాన్ కళ్ళను చూసి ఇవి చిన్న పిల్లల కళ్ళలా ఎంతో మెరిసిపోతున్నాయి అని చెప్పి దానిని తీసుకొని .... పోతూ ఉంటే, శ్రీ పాండురంగారావు గారు దానిని తీసుకొని పోవటానికి ఒప్పుకోలేదు. ఎందుకంటే, వారు ఆ ఫోటోని వారి బావగారైన శ్రీ జి. నారాయణ స్వామి గారికిద్దామని అనుకొన్నారట. శ్రీ నారాయణ స్వామి గారు భగవాన్‌ను 1942లో దర్శించారు. శ్రీ నారాయణ స్వామిగారు భగవాన్‌ను వారి గురువుగా భావించేవారు. అయినా ఆ ఫోటోను మేము తీసుకొని పోతామని శ్రీ పాండురంగారావు గారిని ఒప్పించి తీసుకొని వచ్చాము. అదే ఇప్పుడు మన ఎదురుగా కనిపిస్తున్న ఫోటో. అలా మేము శ్రీ రమణ మహర్షి మార్గములోకి వచ్చాము.

అప్పటినుండి సత్సంగాలలో పాల్గొనటం మొదలయింది. మొదట్లో హిందీ మహావిద్యాలయంలో ప్రతి ఆదివారము సత్సంగం

జరిగేది. అలానే ప్రతి శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు తార్నాకలో ఉన్న సీఫెల్ క్యాంపస్‌లోని కే.యస్. గారింట్లో సత్సంగం జరిగేది. దానికి నేను, మా వారు కలిసి చార్మినార్ నుండి వచ్చేవాళ్ళం. మా వారి ఆఫీస్ తార్నాకలోని డైరీ ఫారం అవ్వటం వలన, అలానే మా వారి ఆఫీస్ 10 గంటలకవటం వలన వారికే ఇబ్బంది ఉండేది కాదు. కానీ నేను డాక్టర్ అవటం వలన చార్మినార్లో ఉన్న ఆయుర్వేద హాస్పిటల్‌కు ఉదయం 8.30 కల్లా డ్యూటీలో ఉండవలసి వచ్చేది. అయినా కే.యన్.గారి సత్సంగాలను మాత్రం విడిచి పెట్టబుద్ధయ్యేది కాదు. అలా కొంత కాలమైన తరువాత గవర్నమెంటు వారు నన్ను వరంగల్‌కు బదిలీ చేశారు. కే.యస్.గారి సత్సంగాలు వదిలిపెట్టి వెళ్ళవద్దనుకొని నేను అక్కడికి వెళ్ళలేదు. కొంతకాలం హిందీ మహావిద్యాలయంలో ఆదివారం సత్సంగాలు జరిగిన తరువాత, సత్సంగాలను ఉస్మానియా విశ్వవిద్యాలంలోని గాంధీ సెంటినరీ హాలుకు మార్చటం జరిగినది. అక్కడ కే.యస్.గారు ఒక ప్రతిపాదన తెచ్చారు. అదేమిటంటే ఇకనుండి ప్రతీ రోజు ఎవరో ఒకరి ఇంట్లో సత్సంగం జరగాలి అని అనడంతో అప్పటి నుండి సోమవారం మా ఇంట్లో, మంగళవారం శివమోహన్ లాల్ గారింట్లో, బుధవారం జోషి గారింట్లో, గురువారం మహాపాత్ర దవే గారింట్లో, శుక్రవారం కే.యస్. గారింట్లో, శనివారం సి.వి.కే. మూర్తి గారింట్లో జరిగేది.

సి.వి.కే. మూర్తిగారిల్లు కంచన్‌బాగ్‌లో ఉండటం వలన ప్రతీ శనివారం కే.యస్.గారిని మా వారు తన స్కూటి మీద తీసుకొని

వెళ్లి మరల వారింటి దగ్గర దింపేవారు. అలా కొంత కాలం గడిచిన తరువాత, దీన్ని గమనించిన కే.యస్.గారు ఇలా అన్నారు. ఇది బాగోలేదు మోహనరావుగారు. మీ మిస్సెస్ కూడా సత్సంగంలో పాల్గొనాలని కోరుకొంటుంది. కాబట్టి నేను ఎలాగోలా వస్తాను. మీరు, మీ మిస్సెస్ కలిసి సత్సంగాలకు రమ్మనమని చెప్పారు. అప్పటి నుండి నేను కూడా ప్రతీ సత్సంగంలో పాల్గొనటం జరిగింది. అలా శ్రీరమణ కేంద్రంతో ఏర్పడ్డ అనుబంధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

1980వ సంవత్సరం నుండి ప్రతీ దసరాకు మేము తిరువణ్ణామలైలో ఉండేవాళ్ళం. కానీ, ఎప్పుడు కార్తీక దీపదర్శనం చేసుకోలేదు. దాంతో ఒకసారి దీప దర్శనం ఎలాగైనా జరిపించేట్లు చూడమని భగవాన్‌ను ప్రార్థించటం జరిగింది. అలా భగవాన్ మమ్మల్ని ఒకసారి అనుగ్రహించటంతో మేము ఇద్దరం దీప దర్శనం చేసుకొని రాత్రి 12 గంటలకు గిరి ప్రదక్షిణకు బయలు దేరాము. గిరి ప్రదక్షిణ చేస్తూ ఉంటే నాకు మోకాళ్ళ నొప్పులు తీవ్రమైనాయి. దాంతో నడవలేక పోయాను. కొంత దూరం నడిచిన తరువాత, ఇక నడిచే శక్తి లేక రోడ్డు మీదనే కూర్చుండిపోయాను. అప్పుడు మా వారితో, నాకు నడిచే శక్తి లేదు. మోకాళ్ళు బాగా నొప్పులు పెడుతున్నాయి. కాబట్టి ఇవాల్టికి ఇక్కడే ఉండి రేపు ఉదయం ఎలాగోలా ఆశ్రమం చేరుకొంటాను అని అన్నాను. దీప దర్శనం రోజున లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తారు కనుక, గిరి చుట్టూ ఎటువంటి వాహనాలు తిరగకుండా అన్ని రహదారులను

మూసివేస్తారు. కానీ ఆశ్చర్యమేమిటంటే, ఎప్పుడయితే నేను నడవ లేక కూలబడి పోయానో, ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు కానీ ఒక ఆటో వచ్చి మా ముందు ఆగింది. ఆ ఆటో నడిపే వ్యక్తితో, "బాబు మమ్మల్ని రమణాశ్రమం దగ్గర కొంచం దించవా" అని అడిగితే, మమ్మల్ని అరుణాచలేశ్వరుని దేవాలయ దర్శనం బయట నుండే చేయించి తీసుకొని వచ్చి రమణాశ్రమం దగ్గర దించాడు. దిగిన తరువాత ఆ అబ్బాయికి డబ్బులిద్దామని చూస్తే అక్కడ ఆటో లేదు. ఆ అబ్బాయి లేడు. ఇది ఎంత అద్భుతం? దీన్ని తలుచుకొన్నప్పుడల్లా ఒళ్ళు జలదరిస్తుంది.

శ్రీ రమణ కేంద్రం స్థాపించిన మొదటి దినాలలో మా అబ్బాయికి పెద్ద ప్రమాదం జరిగింది. వాడికప్పటికి 10 సంవత్సరాల వయస్సు. వాళ్ళ స్కూల్ బస్సు పిల్లలను ఎక్కించుకోవటానికి వచ్చినపుడు బ్రేకులు పడక పిల్లలను గుంజుకుంటూ పోవటాన్ని గమనించిన మా అబ్బాయి ఆ బస్సును ఎలాగైనా ఆపాలని దాన్ని పట్టుకొని ఆపే ప్రయత్నంలో ఆ బస్సు మా వాడిని ఈడ్చుకొంటూ పోయి ఒక చెట్టుకు గుద్దుకొని ఆగిపోయింది. అలా ఆపటంలో మా వాడి శరీరంలోని వివిధ భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్పిస్తే డాక్టర్లు మూడు రోజులు ఏమీ చెప్పలేమని అనటంతో ఏమి చేయాలో పాలుపోలేదు. అప్పుడు మా వారు కే.యస్.గారికి, దవే గారికి, రాజేశ్వర రావు గారికి తెలియ జేయటంతో వారందరూ కూడా ఏమి భయపడవద్దు, మీ అబ్బాయికి ఏమి కాదు, భగవాన్ మీ వాడిని రక్షిస్తాడు అని చెప్పి వాళ్ళందరూ హాస్పిటల్‌కు వచ్చారు. కే.యస్.గారు భగవాన్ యొక్క విభూతిని

మా వాడి నుదుటి మీద ప్రతీరోజు పెట్టేవారు. అదే కాక ప్రతీ రోజు సాయంత్రం వారొచ్చినప్పుడల్లా మృత్యుంజయ మంత్రం నిరంతరాయంగా జపించేవారు. మా అబ్బాయి అలా కొంతకాలం తరువాత కోలుకొన్నాడు. అలా కోలుకోవటం భగవాన్ అనుగ్రహమే.

శ్రీ బలరామ్ రెడ్డిగారు, వారి దగ్గర వున్న ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలను శ్రీ రమణ కేంద్రానికి ఇచ్చారు. కాలాంతరంలో ఆ గ్రంథాలకు చెదలు పట్టటం మొదలయ్యాయి. దాంతో వాటన్నింటిని నా క్లినిక్కు తెప్పించి చెదల నన్నింటిని దులిపించి ఆ గ్రంథాల నన్నింటిని చక్కగా బైండ్ చేయించి తిరిగి కేంద్రానికి ఒప్పజెప్పటం జరిగింది.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

ఆత్మ స్థితిలో స్థిరపడిన వారు జీవితంలో తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేమని అనుకోవడం తప్పు. ఇది తెరమీద నటుడి పాత్ర వంటిది. అతను దుస్తులు ధరించి, నటిస్తూ, అతను పోషిస్తున్న పాత్రను అనుభూతిలోకి తెచ్చుకొని మరీ నటిస్తాడు కానీ అతను ఆ పాత్ర కాదని, నిజ జీవితంలో మరెవరో అని అతనికి తెలుసు. అదే విధంగా, మీరు శరీరం కాదు అని నిశ్చయంగా తెలుసుకున్న తర్వాత, శరీర స్పృహ లేదా 'నేను-దేహం' అనే భావన మిమ్మల్ని ఎందుకు భంగపరచాలి? దేహం చేసే ఏదీ మిమ్మల్ని స్వస్వరూపస్థితి నుండి కదిలించదు. నటుడు జీవితంలో తన నిజ స్థితి గరించి తెలుసుకోవడం, వేదికపై అతని నటనకు అంతరాయం ఎందుకు కలిగిస్తుంది!!

*- భగవాన్ శ్రీ రమణులు*

# జ్ఞానసీమకు దారిచూపిన "ధూమావతి"

రేణుక అయ్యల సోమయాజులు

శ్లో: శూన్య ప్రఖ్యా యా చిల్లీనా ప్రలయే బ్రాహ్మణి జన్మిషు సుప్తౌ
కబలిత సకల బ్రహ్మాండాం తాం కవయ శ్రేష్ఠా జ్యేష్ఠా మాహుః॥

(శూన్యము కాకున్నను శూన్యమువలె దోచునదియు ప్రళయ, నిద్రా అగు దిశలయందు బ్రహ్మాండమును కబళించునదియు అగు చిత్ శక్తిని కవులు శ్రేష్ఠమగు "జ్యేష్ఠ"గా జెప్పుదురు)

సృష్టి, సంవిధాన ప్రక్రియలో జ్ఞానం, శబ్దం, క్రియ, విద్యుత్ ఇత్యాదులతో పాటు చీకటియగు రాత్రిని కూడా పరాశక్తి ప్రసాదించు చున్నది. ధూమము అనగా పొగ. అది వెలిగే మంటలనుండి పుట్టు వెలుగును కప్పుచున్నది. ఈమె పక్వమైన వారిని జ్ఞాన సీమకు తీసుకు వెళ్తుంది. ఉన్నటువంటిది జ్ఞానం. పోవలసినది అజ్ఞానం కదా.

దశమహావిద్యలో ఈ విద్య ఏడవది. దానికి అధికారిణి "వరుణాని" అనే దేవత. వరుణాని వరుణదేవుని భార్య. లోకాలన్నీ పుట్టినవి కాబట్టి వాటికి లయమొందే స్థితి గలదు. అటువంటి లయావస్థలో మిగిలేది మౌనము. దానిని కూడా యోగనిద్ర అంటారు. అట్టి యోగనిద్ర, ఆత్మకన్నా శ్రేష్ఠమైనది లేదని తెలుపు నిద్రయే ధూమావతి.

రూపము: తమో స్వరూపిణిగా ఆమె శరీర వర్ణము నల్లగా నుండును. మహామౌనాన్ని కలిగించే దేవతగా భయంకర రూపిణియై

యుండును. కండ్లు నిద్రాస్థితి కల్గియుండును. ముఖము నందు విరక్తి తాండవించును. కొందరు కాకిని ఈమె ఆసనముగా పేర్కొందురు.

శుద్ధోపాసనము: ఈ ధూమావతీ విద్యకు చెందిన శుద్ధోపాసనమును ''భూమవిద్యగా'' ఉపనిషత్తులు పేర్కొన్నవి. సంకల్పరహిత మహామౌనమే శుద్ధోపాసనము. విశ్వాన్ని తనయొక్క స్మృతి నుండి పారద్రోలి సత్యనిష్ఠను కోరువాడు ధూమావతిని ఉపాసించవలయును. నిద్రాసుఖం మానవుణ్ణి బలవంతునిజేసి మరల కార్యోన్ముఖుడు కావటానికి శక్తినిస్తుంది. కాబట్టి నిద్ర ఒక వరం లాంటిది. మౌనానికి మరో పేరు నిద్ర. ఇచట ఆలోచన లుండవు. అలజడి వుండదు. ఒకానొక నిర్వికల్ప స్థితిలో సుఖ సుషుప్తులందు ఆనందాన్ని అనుభవిస్తాడు యోగి. కావున యోగి విషయంలో అది నిర్వికల్ప శక్తి. మనస్సు సంకల్పాలకు మూలం. దాని పుట్టుక స్థానం హృదయం. అది అణిగినప్పుడు స్మృతిపథంలో మరపు ఏర్పడి నిద్ర వస్తుంది. కాబట్టి శరీరంలో ఈ ధూమావతీశక్తి చలన శక్తికి విరుద్ధంగా తనుమధ్యమంలో వుండి వుంటుంది. ఏలయన శక్తి యొక్క ఉత్పత్తి మూలాధారమైనప్పటికి నివాసం హృదయం కనుక.

ఈ శక్తి యోగులకు విద్యనొసగు దేవత. ఆనందరసమయమగు యోగనిద్రను ప్రసాదించు దేవత. గణపతి మునిని జ్ఞాన సీమ అయిన భగవాన్ వద్దకు తీసుకు వెళ్ళినది కూడా ఈ తల్లియే.

శ్లో: కిన్ను సుకృతం మయాకృత మఖిలేశ్వరి కిం తపస్తప్తమ్।
క్రీడయశివమాం ప్రతిక్షణమానంద సుధానిధావంతః॥

(అఖిలేశ్వరి! నేను ఏమి సుకృతము నొనర్చితినో, తపము నాచరించితినో నన్ను ప్రతిక్షణము ఆనందామృత సాగారాంతరమున క్రీడింప జేయుచున్నావు)

రేణుకా దర్శనానంతరము మంత్రసిద్ధి నొందిన గణపతి మహామంత్రేశ్వరుడైనాడు. భువనేశ్వరి, తార, నందాదేవి, కాళి ఇత్యాది అనేక రూపాలలో దర్శనమిచ్చిన జగన్మాత రేణుకా రూపము నందు అతనియందలి కుండలినీ శక్తిని ఉద్దీపింపజేసి ఆనందామృత సాగరమునందు అతనిని నిరంతరము క్రీడింపజేయ సాగినది. ఆమె అతను పిలిస్తే పలికే దేవత అయినది. అంతే కాదు అతని కుటుంబమునందు ఈనాటికీ ఆమె పిలిస్తే పలికే దేవత!

‘‘నీవు తపము జేయుము ఈశుడు నీకగుపించి ‘‘నిన్ను నీవు తెలుసుకొనుము అని చెప్పును’’ అను శ్రీరమణ మహర్షి వచనములు ఇచట గమనార్హములు. మంత్రసిద్ధి చెందిన గణపతికి తపస్సిద్ధి చెందు సమయము ఆసన్నమైనది. రేణుక కుమారస్వామి హస్తము నందలి వేలాయుధమును గణపతి కిచ్చుట యందలి తత్వార్థము ఇదియే. తనను తెలిసినవాడు సర్వమునూ తెలియగలడు. ఆనాటి ఆదిశంకరులు గూడ చాటిచెప్పినది ఇదియే. కావున అటువంటి గురుదర్శనము ద్వారా ధ్యేయము సిద్ధించునని రేణుక గణపతికి సూచించినది. కాశీ యందు దుర్గామందిర యోగి గూడ ‘‘స్థాలశిరస్సు’’ అనువాని దర్శనము ద్వారా నీకు తపస్సిద్ధియగునని చెప్పియున్నారు. కావున ఇతను గుహావతారుడగు యోగి యొక్క దర్శనమగుననియే సూచించుచున్నది.

అరుణాచలము నందు బ్రహ్మోత్సవములు జరుగు రోజులవి. గణపతి ఈ ఉత్సవ దినములందు అరుణాచలము చేరుకొనెను. 18-11-1907 భారత చరిత్ర యందు సువర్ణాక్షరములతో లిఖింప దగినదై యున్నది. గణపతి విరూపాక్ష గుహను చేరుకున్నాడు. అప్పటికి సమయం మధ్యాహ్నం రెండు గంటలు. గుహ సమీపమున మౌనస్వామి చదునైన రాతిపై గూర్చుండి యుండెను. అతడు తన రాకకై ఎదురుచూస్తున్నట్లు మందహాస వదనుడై కనబడెను. నిశ్చలచిత్తుడై, నిర్మల హృదయుడై, కనులనుండి చల్లని కాంతి వెలుగుల వెన్నెల చిందించుచుండ శాంతిధామము నందు వెలుగు నిండు చంద్రుని వలెనున్న ఆ మౌని దర్శనముతో గఫపతి ఆవేశము చల్లారినది. పడైవీడు నందు రేణుక తనకు అస్త్రము నిచ్చిన దృశ్యము కనులయందు గనపడినది. అచట తాను చూచిన ఏకముఖ కుమారస్వామి రూపము అతనికి మౌనస్వామి యందు గోచరించినది. ''ఇతడే స్థూలశిరస్సు. నీకు తపఃసిద్ధి నొసగువాడు'' అని చెప్పియున్న దుర్గామందిర యోగి మాటలు అంతరాంతరాలలో మ్రోగినవి. ఒకేమారు వినయము, విధేయత, ఆర్ద్రత ఇత్యాది శరణాగతి లక్షణములు గణపతి యందు చోటుచేసుకొన్నవి. అతడు మౌనస్వామిని సమీపించారు. మోకాళ్ళపై నిలబడి ఆ స్వామీ కుడి పాదమును కుడిచేతితోను, ఎడమ పాదమును ఎడమచేతితోను పట్టుకుని సంపూర్ణార్పిత మనస్కుడై

గీ: ''తపము - బహుశశ్చరితము, శాస్త్రములు అధీతములు, మహామంత్రములు - జపములు తపః స్వరూప మెరుగునట్లుంటి

తద్రూప మెరుగుదీవు నను సత్కృప ననుగ్రహింపుమయ్య" అని ప్రార్థించాడు.

ఏ విధంగానైతే గణపతి ముని శ్రీరమణ మహర్షి వద్దకు వచ్చి ఇలా "నేను సకల శాస్త్రములను చదివితిని, తపస్సు నాచరించితిని, కోట్ల మంత్రజపమును చేసితిని అయినను తపస్సు యొక్క ఫలితము ఇంకనూ తెలియలేదు, నాకు శాశ్వతమైన మరియు నిత్యమునైన సుఖము ఇంకను కలుగలేదు అని అన్నాడో, అదే విధంగా నారదుడు కూడా సనత్కుమారుని వద్దకు చేరి ఈ విధమైన ప్రశ్ననే అడిగినట్లు చందోగ్యోపనిషత్తు నందు తెలియజేయబడినది. అప్పుడు సనత్కుమారుడు ఏవిధంగానైతే శ్రీరమణ మహర్షి గణపతి మునితో మంత్రమునకు మూలము కనుక్కొనమని చెప్పారో అలానే సనత్కుమారుడు కూడా నీవు నేర్చుకున్నదానికంతటికీ మూలమును కనుకొన్నప్పుడు అనంతమైన సుఖం కలుగుతుంది అని నారదునికి చెప్పి "భూమవిద్య"ను ఉపదేశించారు.

యోవై భూమ తత్ సుఖం నాల్పే సుఖమస్తి
భూమైవసుఖం భూమత్వేవ విజిజ్ఞాసితవ్య ఇతి
భూమానం భగవః విజిజ్ఞ్యాస ఇతి

అలా సనత్కుమారుని ద్వారా భూమవిద్యను ఈ ప్రపంచానికి పరిచయం చేసిన వాడు నారదుడు. ఆ తరువాత కాలములో ఆ విద్య మరుగున పడిపోయింది. కొన్నివేల సంవత్సరాల తరువాత తిరిగి ఆ విద్యను మరల కలియుగంలో సనత్కుమారుని అంశ

అయిన శ్రీ భగవాన్ రమణ మహర్షి, గణపతి ముని ద్వారా ఈ విశ్వానికి తిరిగి పరిచయం చేశారు.

అలా మౌనస్వామి హృదయము కరుణాసముద్రమైనది. దశాబ్దమునకు పైగా మౌనమునందే యుండిన ఈ మహనీయుడు తన మౌనమును త్యజించాడు. అతనియందు వాణి ఉత్తేజభరితమై శబ్దచక్రాల రథమధిరోహింప అతని యందలి కదలని వాణీరథము కదిలింది. గణపతి శిరస్సుపై తన అభయ హస్తము నుంచారు. సమయమెంత మహిమాన్వితమైనది! ఇరువురు మహాయోగుల సమాగమమునకు ముహూర్తము కుదిర్చిన ఆ అరుణాచలుడెంత దయాళువు!

శ్లో: వందే శ్రీ రమణర్షే రాచార్యస్య పదాబ్జమ్ ।

యోమో2దర్శయదీశం భాంతం ధ్వాంత మతీత్య ॥

(అంధకారమునకావల ప్రకాశించు ఈశ్వరుని నాకు జూపిన ఆచార్య శ్రీరమణ మహర్షుల పాదారవిందములకు మ్రొక్కుదును)

అరుణాచలమున "రమణోదయము" జరిగిన ఈ శుభదినము కార్తీక శుద్ధ చతుర్దశి - అశ్వినీ నక్షత్రయుక్త సోమవారము. 'నాయన-రమణ' అను నామములతో ఈ తపోధనులు చరిత్ర యందు సనత్కుమార - నారదుల వలె స్థిరముగా నిలిచిపోయిరి.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# Help Others to Help Yourself

Talk No. 35

Dr K Subrahmanian

"Arunachala, you are *omkaara swarupa;* there is no one superior to you. There is no one equal to you who can understand you, O Arunachala!" Bhagavan says that the Lord is *omkaara,* and it is impossible for us to understand him with our limited mind. In fact, our knowledge about everything is nothing compared to what we should know. We worry about so many things in life. For instance, we say that during this monsoon, it has not been raining as much as it normally does. June is over; we are into July, and we, like the rest of India, have not had sufficient rain. Africa, on the other hand, is experiencing excess rain, and consequently, the people there are suffering a great deal. On the other hand, thousands of children are dying in Sudan, Somalia, Kenya, Zambia and Zimbabwe because of drought and war. Most parts of Europe have rains now, but what they're looking forward to is sunshine. By and large, in places where you don't expect rains, it is raining; and where you expect rains, there is no rain. Why such things happen is difficult to understand.

Given our limited mind, it is difficult to understand things completely. For example, will it be possible for me to understand you? No, it is very difficult. All that I have at the moment are the few experiences I have had with you, and based on them, I can anticipate your general reaction to certain things. I can understand you completely

only if I put myself in your shoes, when I become you. Otherwise, it is impossible to understand you, or anyone for that matter. We can't say that we understand our children, but we can say that we love them. Although we don't understand our wife or husband completely, we still love them; and where there is love, there is no need to understand with the mind, but with our heart. Where there is the heart, the mind automatically merges with it.

We don't understand our wife and our children completely because we don't know ourselves completely. When we don't understand ourselves completely, how can we understand others? Our everyday problems are the result of this partial understanding we have of ourselves and others. Is there any way to fix this? Whether one is rich or poor, we all have problems. We always consider other people's problems as being small, but, as far as the person facing the problem is concerned, it is big. When you are confronted with a problem, big or small, you usually discuss it with a person who is really interested in or concerned about you. After the discussion, your mind becomes light because when you share your sorrows with another, they become half. In other words, if you keep your sorrows to yourself, you may have a physical or a mental breakdown because of the tension.

When you have a problem, you tackle it because it's necessary; merely thinking about it all the time is not the solution. When you're unable to solve it, you become highly stressed; you becomeso preoccupied with it that you stop thinking of other people. If, however, instead of

